


# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 05 సంచిక : 72 | సోమవారం 13 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## విశాఖలో మరో కీలక మైలురాయి మంత్రి నారా లోకేశ్ హర్షం


2 లో

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఏపీని సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా మరో కీలక మైలురాయిని అధిగమించిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఐటీ రంగంలో ఒక మహత్తర ముందడుగని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి, రాష్ట్రాన్ని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలపాలనే తపన ప్రతిరోజూ తమను ఆశ్చర్యపరుస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

"వెల్‌కమ్ టు వైజాగ్ ఐబీఎం" అంటూ మంత్రి స్వాగతం

ప్రపంచ ఐటీ దిగ్గజం ఐబీఎం విశాఖపట్నంలో తన కార్యకలాపాలను ప్రారంభించనుండటంపై ఆనందం వ్యక్తం చేసిన లోకేష్ "వెల్‌కమ్ టు వైజాగ్ ఐబీఎం" అంటూ సోషల్ మీడియా వేదికగా స్వాగతం పలికారు.

## చంద్రబాబు డైరెక్షన్‌లోనే రేవంత్ పాలన, కాళేశ్వరంపై కుట్రలు: జీవన్ రెడ్డి


2 లో

- మేడిగడ్డ నిర్లక్ష్యం
- కరువు ముప్పు హెచ్చరిక
- రైతులపై ప్రభావం
- ప్రభుత్వంపై విమర్శలు

# రైతులకు భారీ ఊరట

## సాదాబైనామాల పరిష్కారం ప్రారంభం

- నిబంధనల సవరణతో లైన్ క్లియర్
- అఫిడవిట్ రూల్ సడలింపు
- లక్షల దరఖాస్తులకు ఊపిరి
- ఆర్డీవోల విచారణ ప్రారంభం
- తిరస్కరించిన దరఖాస్తులకు అవకాశం
- భూ భారతి చట్టం అమలు
- తహసీల్దార్ల నోటీసులు జారీ
- 30 రోజుల్లో క్లియర్ అవకాశం



మిగతాది 2 లో..


**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణలో సాదాబైనామాలు క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. భూమి అమ్మినవారు, కొన్న వారు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలని గతంలో తీసుకువచ్చిన నిబంధనతో.. చాలా మంది రైతుల సాదాబైనామా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యారు. దీంతో చాలా మంది రైతుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే ఈ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. ఈ క్రమంలోనే సాదాబైనామాల పరిష్కారాలు తాజాగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్న సాదాబైనామా క్రమబద్ధీకరణకు మార్గం సుగమం అయింది.

రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ విచారణాధికారిగా సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సాదాబైనామా కోసం 2020 అక్టోబరు-నవంబరులో తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 లక్షల మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తులు అందాయి. ఆ దరఖాస్తులన్నింటినీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆఫీస్ ఆన్‌లైన్ ద్వారా జిల్లా కలెక్టరేట్లకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అయితే.. 2023లో కొన్ని దరఖాస్తులను ఆయా జిల్లాల కలెక్టర్లు తిరస్కరించారు.

2025లో భూముల క్రయవిక్రయదారులు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన.. కూడా కొన్ని దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. ఈ క్రమంలోనే 9 లక్షల దరఖాస్తుల్లో కేవలం 7 వేలు మాత్రమే పరిశీలన పూర్తిచేశారు. 2014 కంటే ముందు అమ్మిన భూమికి.. భూమిని అమ్మినవారు ఇప్పుడు అఫిడవిట్‌లు ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో కొన్ని జిల్లాల్లో భారీగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యారు. అయితే.. గత నెల రెవెన్యూ శాఖ.. ఈ నిబంధనలను సవరించడంతో సాదాబైనామాల పరిష్కారానికి లైన్ క్లియర్ అయింది. ఇందులో భాగంగానే గతంలో తిరస్కరించిన సాదాబైనామా దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్లకు వినతులు వెల్లువెత్తుతున్నాయి.

## ఇంటర్ ఫలితాలు విడుదల

- బాలికలదే ఆధిక్యం
- ఫస్ట్ ఇయర్ 66.02% పాస్
- సెకండ్ ఇయర్ 70.58% పాస్
- ప్రభుత్వ కాలేజీల్లో మెరుగుదల
- త్వరలో సప్లిమెంటరీ పరీక్షలు



2 లో

## దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శాంతి సస్పెండెడ్


2 లో

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** దేవాదాయాశాఖ అధికారిణి కె. శాంతి సస్పెండ్ కు గురయ్యాడు. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. శాంతి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని సమాచారం రావడంతో.. ఏప్రిల్ 6వ తేదీన ఆమెపై కేసు నమోదు చేశారు.

## ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం

### 4.6 తీవ్రతతో వణికిన హిందూకుష్ ప్రాంతం


2 లో

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆఫ్ఘనిస్తాన్‌లో ఆదివారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5:29 గంటలకు భూమి కంపించిందని, భూ అంతర్భాగంలో 150 కిలోమీటర్ల లోతులో దీని కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రధానంగా హిందూకుష్ పర్వత ప్రాంతం (భూకంప ప్రభావిత ప్రాంతం)లో ఉండటం, భారత, యురేసియన్ టెక్టోనిక్ ప్లేట్ల ఘర్షణ కారణంగా ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గుమందు బ్యాన్!


2 లో

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 'డ్రాఫ్ట్ నేషనల్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా 2026'లో భాగంగా.. రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు, జలుబు సిరప్‌లను ప్రిస్క్రైబ్ చేయకూడదని, అమ్మకుండా బ్యాన్ విధించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

## పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీలకు త్రీ-లైన్ విప్ జారీ



2 లో

- ఏప్రిల్ 16-18 కీలకం
- ఎంపీలకు హాజరు తప్పనిసరి
- కీలక బిల్లులకు సిద్ధం
- మహిళా బిల్లుపై ఫోకస్పార్లమెంట్‌లో ఉత్కంఠ

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో అధికార భారతీయ జనతా పార్టీ తమ ఎంపీలకు అత్యంత కఠినమైన 'త్రీ-లైన్ విప్' జారీ చేసింది. ఏప్రిల్ 16 నుండి 18 వరకు లోక్‌సభ, రాజ్యసభలోని బీజేపీ ఎంపీలందరూ తప్పనిసరిగా సభలో ఉండాలని పార్టీ ఆదేశించింది. ప్రభుత్వం కొన్ని కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించుకునే అవకాశం ఉన్నందున, సభ్యులందరూ సభకు హాజరై ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పార్టీ చీఫ్ విప్ స్పష్టం చేశారు. ఈ మూడు రోజులు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈసారి సమావేశాల్లో అందరి దృష్టి ప్రధానంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు, దాని తదుపరి పరిణామాలపైనే ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం కోటాను కల్పించే ఈ చారిత్రాత్మక బిల్లుకు సంబంధించి నియోజకవర్గాల పునర్విభజన, జనాభా గణన ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది

# రైతులకు భారీ ఊరట

## సాదాబైనామాల పరిష్కారం ప్రారంభం

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణలో సాదాబైనామాలు క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. భూమి అమ్మినవారు, కొన్న వారు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలని గతంలో తీసుకువచ్చిన నిబంధనతో.. చాలా మంది రైతుల సాదాబైనామా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యారు. దీంతో చాలా మంది రైతుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే ఈ నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. ఈ క్రమంలోనే సాదాబైనామాల పరిష్కారాలు తాజాగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్న సాదాబైనామా క్రమబద్ధీకరణకు మార్గం సుగమం అయింది.

రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ విచారణాధికారిగా సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సాదాబైనామా కోసం 2020 అక్టోబరు–నవంబరులో తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 లక్షల మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తులు అందాయి. ఆ దరఖాస్తులన్నింటినీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ ఆఫీస్ ఆన్‌లైన్ ద్వారా జిల్లా కలెక్టరేట్లకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అయితే.. 2023లో కొన్ని దరఖాస్తులను ఆయా జిల్లాల కలెక్టర్లు తిరస్కరించారు.

2025లో భూముల క్రయవిక్రయదారులు ఇద్దరూ అఫిడవిట్ సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన.. కూడా కొన్ని దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. ఈ క్రమంలోనే 9 లక్షల దరఖాస్తుల్లో కేవలం 7 వేలు మాత్రమే పరిశీలన పూర్తిచేశారు. 2014 కంటే ముందు అమ్మిన భూమికి.. భూమిని అమ్మినవారు ఇప్పుడు అఫిడవిట్‌లు ఇచ్చేందుకు ముందుకు రాకపోవడంతో కొన్ని జిల్లాల్లో భారీగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యారు. అయితే.. గత నెల రెవెన్యూ శాఖ.. ఈ నిబంధనలను సవరించడంతో సాదాబైనామాల పరిష్కారానికి లైన్ క్లియర్ అయింది. ఇందులో భాగంగానే గతంలో తిరస్కరించిన సాదాబైనామా దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్లకు వినతులు వెల్లువెత్తుతున్నాయి.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సాదాబైనామాల క్రమబద్ధీకరణ తహసీల్దార్లు పూర్తి చేయగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ప్రకారం ఆ అధికారాలను ఆర్డీవోలకు కల్పించారు. తహసీల్దార్లు విచారణ నివేదిక పంపిస్తే.. వాటిని ఆర్డీవోలు పరిశీలించి భూ భారతి పోర్టల్లో భూమికి సంబంధించిన సమాచారాన్ని నమోదు చేసి హక్కులు కల్పిస్తున్నారు. దీంతో ప్రస్తుతం క్షేత్రస్థాయి చేపట్టిన విచారణలో వెల్లడైన విషయాలు కీలకంగా మారుతున్నాయి. సాదాబైనామా కోసం దరఖాస్తు చేసుకున్న భూములకు సరిహద్దుల్లో ఉండే రైతులకు తహసీల్దార్లు నోటీసులు జారీ చేస్తున్నారు. రైతు అఫిడవిట్ పూర్తి ఆధారాలతో పాటు 30 రోజుల పాటు అభ్యంతరాలేవీ రాకుంటే సాదాబైనామా క్రమబద్ధీకరణ సులువు అవుతుందని రెవెన్యూ వర్గాలు సూచిస్తున్నాయి.

## ఏపీ రాజధానిగా అమరావతి: మాజీ ఎంపీ వీ.హనుమంతరావు కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వీ.హనుమంతరావు ఒక ఆసక్తికరమైన ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. తెలుగు రాష్ట్రాల మధ్య పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాల విషయంలో పరస్పర సహకారం ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కొత్త కంపెనీల ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పారిశ్రామికవేత్తలకు, వ్యక్తులకు పెద్దపీట వేస్తున్నామని వీహెచ్ గుర్తుచేశారు. ఇదే సూత్రాన్ని ఏపీ ప్రభుత్వం కూడా పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. "తెలంగాణలో పరిశ్రమల స్థాపనలో ఏపీ వారికి మేము తగిన అవకాశాలు కల్పిస్తున్నాం. ఇక్కడ ఎంతో మంది ఏపీ వ్యక్తులు వ్యాపారాలు సాగిస్తున్నారు. అదే విధంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కంపెనీల ఏర్పాటు విషయంలో తెలంగాణ వారికి కూడా సమాన అవకాశాలు కల్పించాలి. రెండు రాష్ట్రాల మధ్య పెట్టుబడులు, ఉపాధి విషయంలో సమతుల్యత ఉండాలి. అప్పుడే ఇరు రాష్ట్రాల యువతకు మేలు జరుగుతుంది" అని వీహెచ్ అభిప్రాయపడ్డారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్న తరుణంలో, ఇలాంటి ప్రతిపాదనలు చర్చనీయాంశంగా మారాయి. హైదరాబాద్ తరహాలోనే అమరావతి కూడా అభివృద్ధి చెందాలని కోరుకుంటూనే, అక్కడ తెలంగాణ పెట్టుబడిదారులకు, నిపుణులకు తలుపులు తీయాలని ఆయన కోరారు.

## మందుబాబులకు షాకివ్వనున్న ప్రభుత్వం.. లిక్కర్ రేట్లపై యుద్ధం ఎఫెక్ట్!



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** వచ్చే నెలలో లిక్కర్ ధరలు పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. అందుకోసం కావాల్సిన కసరత్తును మొదలుపెట్టింది. ధరలను నిర్ధారించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని సైతం ఏర్పాటు చేసింది. అందులో ఒక రిటైర్డ్ జడ్జి, ఒక రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్, ఒక ఆడిటర్ ఉన్నారు. ఈ కమిటీ మద్యం ఉత్పత్తిదారుల ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ ప్రక్రియ మొత్తం ఈ నెల చివర ముగియనుంది. వచ్చేనెలలో కొత్త మద్యం ధరలు అమలులోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

ప్రతి రెండేళ్లకు ఒకసారి..

రాష్ట్రంలో ప్రతి రెండేళ్లకూ ఒకసారి లిక్కర్ ధరలను సమీక్షించడం ఆనవాయితీ. బీఆర్ఎస్ హయాంలో 2023 మే నెలలో లిక్కర్ ధరలను పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గతేడాది 2025 మేలో లిక్కర్ రేట్లను సవరించాలని కంపెనీలు ఒత్తిడి చేశాయి. కానీ ప్రభుత్వం కొంత కాలం వరకు ఓపిక పట్టాలని చెప్పడంతో ఆ ప్రయత్నాలకు ఫుల్ స్టాప్ పడింది. కొన్ని రోజులుగా మద్యం ఉత్పత్తి కంపెనీలు రేట్లను సమీక్షించాలని కోరడంతో ప్రభుత్వం ధరల నిర్ధారణకు కమిటీని నియమించింది. ముగ్గురు సభ్యులతో కూడిన ఆ కమిటీ వచ్చేవారంలో తొలి సమావేశం నిర్వహించి, కంపెనీల ప్రపోజల్స్‌ను పరిశీలించనున్నట్లు తెలిసింది. ఈనెల చివరన కమిటీ తన పూర్తిస్థాయి నివేదిక అందిస్తుందని, వచ్చే నెలలో కొత్త మద్యం ధరలు అమలవుతాయని ఎక్సయిజ్ శాఖ వర్గాల్లో డిస్కషన్ జరుగుతున్నది.

యుద్ధం ఎఫెక్ట్ సైతం..

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ ప్రభావం లిక్కర్ కంపెనీలపై పడింది. దీంతో మద్యం సీసాల తయారీ ఖర్చు పెరిగిందని నిపుణులు అంటున్నారు. గ్యాస్ కొరత కారణంగా సీసాల తయారీ పరిశ్రమలు రేట్లను పెంచాయి. ఆ ప్రభావం మద్యం తయారీదారులపై పడటం వల్ల లిక్కర్ రేట్లను సవరించాలని కోరుతున్నాయి.

కేబినెట్ సబ్ కమిటీ గ్రీన్ సిగ్నల్..

అదనపు ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సైతం మద్యం ధరలను పెంచేందుకు సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిసింది. విమర్శలు రాకుండా అన్ని కోణాల్లో ఆలోచించి లిక్కర్ రేట్లను సవరించాలని సూచించినట్లు సమాచారం. లిక్కర్ రేట్లను 12–15 శాతానికి పెంచాలని కంపెనీలు విజ్ఞప్తులు చేస్తున్నాయి. కానీ అంత మేర ధరలను పెంచితే ప్రజల నుంచి విమర్శలు వచ్చే అవకాశం ఉంది. అందుకే మధ్యేమార్గంగా 3–5శాతం పెంచే అవకాశం ఉందని తెలిసింది. నార్మల్ బ్రాండ్స్ బాటిల్‌కు (750 ఎంఎల్) కనిష్టంగా రూ. 60–80 పెంచడం, ప్రీమియం బ్రాండ్స్‌కు రూ. 100--120 వరకు పెంచే చాన్స్ ఉంది. దీంతో ప్రతి నెలా ప్రభుత్వానికి అదనంగా దాదాపు రూ. 300 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉంటుంది.

## విద్యార్థులకు అలర్ట్.. ఏపీ ఇంటర్ ఫలితాలు ఎప్పుడంటే ?



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్. ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఆదివారం తెలంగాణ ఇంటర్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. మరో వారం రోజుల్లో ఏపీ ఫలితాలను కూడా విడుదల కానున్నాయి. అంటే దాదాపుగా ఏప్రిల్ 18 లేదా 19వ తేదీలలో ఏపీ ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నారు అధికారులు.ఇప్పటికే వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తి చేసిన ఏపీ విద్యాశాఖ, ప్రస్తుతం ఫలితాలను విడుదల చేసేందుకు అవసరమైన తతంగం పూర్తి చేస్తోంది. ఈ నెల 16వ తేదీ నాటికి ఇంటర్ ఫలితాలకు సంబంధించిన ప్రాసెస్ మొత్తం ఫినిష్ చేసే దిశగా అడుగులు వేస్తోంది. అన్నీ కుదిరితే ఏప్రిల్ 18 లేదా 19 తేదీలలో ఇంటర్ ఫలితాలు కచ్చితంగా రిలీజ్ కానున్నాయి. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మార్చి 23వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ సారి ఇంటర్ ఫస్టియర్ కు కొన్ని మార్పులు చేశారు. అందుకే పరీక్షల నిర్వహణతో పాటు వ్యాల్యూషన్ కొంత ఆలస్యం అయిందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శాంతి సస్పెండెడ్

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** దేవాదాయాశాఖ అధికారిణి కె. శాంతి సస్పెండ్ కు గురయ్యాడు. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. శాంతి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని సమాచారం రావడంతో.. ఏప్రిల్ 6వ తేదీన ఆమెపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 7వ తేదీ ఉదయం నుంచి ఆమెకు సంబంధించిన ఇళ్లు, ఆఫీసుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.1.37 కోట్ల వరకూ ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించారు. అదేరోజున శాంతిని అరెస్ట్ చేసి.. కోర్టులో హాజరు పరచగా.. ఈనెల 21 వరకూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో శాంతిని విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

ఏపీ సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు పైగా కస్టడీలో ఉంటే.. వాళ్లను సస్పెండ్ చేయాలి. ఈ మేరకుశాంతిని విధుల నుంచి సస్పెండ్ చేశామని, ఏప్రిల్ 7 నుంచి ఆమె విధుల్లో లేరని కమిషనర్ ఆదేశాల్లో పేర్కొన్నారు. తమ అనుమతి లేకుండా ఆమె హెడ్ క్వార్టర్ ను వదిలి వెళ్లకూడదని పేర్కొన్నారు.

## రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గుమందు బ్యాన్!

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 'డ్రాఫ్ట్ నేషనల్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా 2026'లో భాగంగా.. రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు, జలుబు సిరప్‌లను ప్రిస్క్రైబ్ చేయకూడదని, అమ్మకుండా బ్యాన్ విధించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. గత కొన్ని సంవత్సరాలుగా, ముఖ్యంగా 2025లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో కలుషిత దగ్గు సిరప్‌ల కారణంగా జరిగిన చిన్నారుల మరణాల నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది.

ఈ ప్రతిపాదిత నిబంధనల ప్రకారం.. ఐదేళ్ల లోపు వారికి సాధారణంగా దగ్గు మందులను సిఫార్సు చేయవద్దు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో మందులు ఇవ్వాల్సి వస్తే, అవి కేవలం అర్హులైన వైద్యుల పర్యవేక్షణలో, ఖచ్చితమైన డోసేజ్‌తో, అతి తక్కువ కాలం మాత్రమే వాడాలని స్పష్టం చేస్తున్నారు. మల్టిపుల్ డ్రగ్ కాంబినేషన్లు ప్రాణాంతకమయ్యే అవకాశం ఉన్నందున వాటిని పూర్తిగా నివారించాలని సూచిస్తున్నారు. చిన్నారులకు వచ్చే సాధారణ దగ్గు, జలుబు వంటివి చాలా సందర్భాల్లో 'సెల్ఫ్–లిమిటింగ్' అని, వాటి కోసం రసాయనాలతో కూడిన మందులు అవసరం లేదని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. రెండేళ్ల లోపు పిల్లల దగ్గుకు ఆవిరి పట్టడం, ముక్కును శుభ్రపరచడం, గోరువెచ్చని నీరు, ద్రవాహారం ఇవ్వడం వంటి హోం రెమెడీలను పాటించడం మేలని చెబుతున్నారు. ఈ డ్రాఫ్ట్ నిబంధనలు త్వరలో దేశవ్యాప్తంగా అధికారికంగా అమలు కానున్నాయి. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు దీనిపై అడ్వైజరీలు జారీ చేశాయి.

## చంద్రబాబు డైరెక్షన్‌లోనే రేవంత్ పాలన, కాళేశ్వరంపై కుట్రలు: జీవన్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ప్రముఖ న్యూస్ ఛానల్ తో మాట్లాడుతూ.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా కాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో నడుస్తోందని ఆయన ఆరోపించారు. కేవలం చంద్రబాబు మెప్పు పొందడం కోసమే రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తున్నారని, ఇందులో భాగంగానే మేడిగడ్డ బ్యారేజీని ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.

అలాగే మేడిగడ్డ బ్యారేజీకి వెంటనే మరమ్మతులు చేపట్టకుండా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను వంచిస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. "మేడిగడ్డ రిపేర్లు చేయకుండా కాలయాపన చేయడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు గండి పడుతోంది. ఎల్ నినో ప్రభావం పడి, రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడితే మేడిగడ్డ లేని లోటు ఏంటో ప్రజలకు అప్పుడు స్పష్టంగా అర్థమవుతుంది. ఆ సమయంలో ప్రజలు పడే ఇబ్బందులను చూసి రేవంత్ రెడ్డిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు" అని ఆయన హెచ్చరించారు.

కరువు ముప్పుపై హెచ్చరిక..

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయడం వల్ల భవిష్యత్తులో సాగునీరు, తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర రైతాంగాన్ని బలి చేయొద్దని, వెంటనే మేడిగడ్డ బ్యారేజీ పై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## విశాఖలో మరో కీలక మైలురాయి.. మంత్రి నారా లోకేశ్ హర్షం

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఏపీని సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా మరో కీలక మైలురాయిని అధిగమించిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఐటీ రంగంలో ఒక మహత్తర ముందడుగని ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి, రాష్ట్రాన్ని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలపాలనే తపన ప్రతిరోజూ తమను ఆశ్చర్యపరుస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

"వెల్‌కమ్ టు వైజాగ్ ఐబీఎం" అంటూ మంత్రి స్వాగతం

ప్రపంచ ఐటీ దిగ్గజం ఐబీఎం విశాఖపట్నంలో తన కార్యకలాపాలను ప్రారంభించనుండటంపై ఆనందం వ్యక్తం చేసిన లోకేష్ "వెల్‌కమ్ టు వైజాగ్ ఐబీఎం" అంటూ సోషల్ మీడియా వేదికగా స్వాగతం పలికారు. ఐబీఎం వంటి ప్రతిష్టాత్మక సంస్థ రాకతో విశాఖకు మరిన్ని ఐటీ పెట్టుబడులు వస్తాయని, తద్వారా నగరం అంతర్జాతీయ ఐటీ మ్యాప్‌లో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో ఉత్తరాంధ్ర యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని నారా లోకేష్ తెలిపారు.

ఐటీ రంగానికిచిరునామాగా విశాఖ

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిని పరుగులు పెట్టించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని లోకేష్ స్పష్టం చేశారు. ఐటీ రంగానికి విశాఖపట్నం చిరునామాగా మారుతుంటే, అత్యాధునిక క్వాంటం టెక్నాలజీతో అమరావతి గ్లోబల్ సెంటర్‌గా ఎదుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎజప్ట్రశీశీంమాజూవవఎజప్ట్రశీశీంవాూా అనే హ్యాష్‌ట్యాగ్‌తో లోకేష్ తన ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఏపీ అభివృద్ధి బాటలో వేగంగా దూసుకుపోతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

## ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం
## 4.6 తీవ్రతతో వణికిన హిందూకుష్ ప్రాంతం



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఆఫ్ఘనిస్తాన్‌లో ఆదివారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5:29 గంటలకు భూమి కంపించిందని, భూ అంతర్భాగంలో 150 కిలోమీటర్ల లోతులో దీని కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రధానంగా హిందూకుష్ పర్వత ప్రాంతం (భూకంప ప్రభావిత ప్రాంతం)లో ఉండటం, భారత, యురేసియన్ టెక్టోనిక్ ప్లేట్ల ఘర్షణ కారణంగా ఇక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

విపత్తు గుప్పిట్లో ఆఫ్ఘన్ – భారత్ మానవతా దృక్పథం

గడిచిన కొద్ది రోజులుగా ఆఫ్ఘనిస్తాన్‌ను ప్రకృతి వైపరీత్యాలు అతలాకుతలం చేస్తున్న విషయం తెలిసిందే. భూకంపాలతో పాటు భారీ వర్షాలు, వరదల కారణంగా ఇప్పటివరకు 35 మంది మరణించగా, 52 మంది గాయపడినట్లు అక్కడి విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. సుమారు 131 ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా, వందలాది ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ క్లిష్ట సమయంలో భారత్ తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. బాధితుల కోసం కిచెన్ సెట్లు, హైజీన్ కిట్లు, ప్లాస్టిక్ షీట్లు, స్లీపింగ్ బ్యాగులు వంటి నిత్యావసర సామగ్రిని ఇప్పటికే భారత్ పంపిణీ చేసింది. "ఆఫ్ఘన్ ప్రజలకు భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

## పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీలకు త్రీ-లైన్ విప్ జారీ

**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో అధికార భారతీయ జనతా పార్టీ తమ ఎంపీలకు అత్యంత కఠినమైన 'త్రీ–లైన్ విప్' జారీ చేసింది. ఏప్రిల్ 16 నుండి 18 వరకు లోక్‌సభ, రాజ్యసభలోని బీజేపీ ఎంపీలందరూ తప్పనిసరిగా సభలో ఉండాలని పార్టీ ఆదేశించింది. ప్రభుత్వం కొన్ని కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించుకునే అవకాశం ఉన్నందున, సభ్యులందరూ సభకు హాజరై ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పార్టీ చీఫ్ విప్ స్పష్టం చేశారు. ఈ మూడు రోజులు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఉత్కంఠ..

ఈసారి సమావేశాల్లో అందరి దృష్టి ప్రధానంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు, దాని తదుపరి పరిణామాలపైనే ఉంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం కోటాను కల్పించే ఈ చారిత్రాత్మక బిల్లుకు సంబంధించి నియోజకవర్గాల పునర్విభజన, జనాభా గణన ప్రక్రియపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. అయితే, ఈ బిల్లును సజావుగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా మహిళా సాధికారత దిశగా తమ నిబద్ధతను చాటుకోవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే బీజేపీ తన ఎంపీలను అప్రమత్తం చేయడం, పార్లమెంట్‌లో మౌలిక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారనే సంకేతాలను ఇస్తున్నట్లు తెలుస్తుంది.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల




**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరం రిజల్ట్స్ ను ప్రభుత్వ సలహా దారు కెకె, ఇంటర్ సెక్రటరీ యోగితా రాణా రిలీజ్ చేశారు. జనరల్, ఒకేషనల్ కలిపి 70.58 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా నమోదైనట్లు తెలిపారు. ఫస్టియర్ మొత్తం విద్యార్థులు 4,89,123 మంది.. పాసైన విద్యార్థులు 3,23,807 మంది.. ఇంటర్ ఫస్టియర్ ఉత్తీర్ణత శాతం 66.02.. బాలికల ఉత్తీర్ణత 74.4 శాతం.. బాలుర ఉత్తీర్ణత 57.69 శాతం నమోదైనట్లు తెలిపారు.

సెకండియర్ మొత్తం విద్యార్థులు 5,07,948.. సెకండియర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులు 3,58,490 మంది.. సెకండియర్‌లో ఉత్తీర్ణత శాతం 70.58.. బాలికల ఉత్తీర్ణత 78.65 శాతం.. బాలుర ఉత్తీర్ణత 62.5 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ.. ప్రభుత్వ కాలేజీల్లో ఉత్తీర్ణత పెరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభంకానున్నట్లు తెలిపారు. దివ్యంగా విద్యార్థులకు స్కూటర్ లు అందజేయనున్నట్లు వెల్లడించారు. నెల రోజుల్లోనే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.

పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగాయి. ఈ ఎగ్జామ్స్ కు 9 లక్షల 97 వేల 75 మంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరంలో 4,89,126 మంది ద్వితీయ సంవత్సరంలో 5,07,949 మంది ఉన్నారు. మొత్తం 1495 పరీక్ష కేంద్రాలలో ఈ ఎగ్జామ్స్ జరిగాయి.

## తండ్రి కాదు.. వీడు 'మృగం'.. కన్న కూతురిపై అఘాయిత్యానికి పాల్పడ్డ రాక్షసుడు!



**న్యూస్ డెస్క్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** రక్షణగా ఉండాల్సిన తండ్రే భక్షకుడిగా మారాడు. రక్త సంబంధాన్ని మరిచి, కనిపెంచిన కూతురిపైనే అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలంలోని ఒక గ్రామంలో చోటు చేసుకున్న ఈ అమానుష ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. సదరు నిందితుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే, కొంతకాలంగా తన పెద్ద కుమార్తెపై ఆ తండ్రి విచక్షణ కోల్పోయి అత్యాచారానికి పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో తండ్రి ప్రవర్తనపై అనుమానం వచ్చిన భార్య, అతడిని నిలదీయడంతో అసలు విషయం బయటపడింది. తన కుమార్తెపై భర్తే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలుసుకున్న భార్య అతడితో తీవ్రంగా గొడవ పడింది. ఇంట్లో గొడవ పెద్దది కావడంతో, తన ఇద్దరు కుమార్తెల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారిని తీసుకుని తన పుట్టింటికి వెళ్లిపోయింది.

కడుపునొప్పితో ఆసుపత్రికి వెళ్తే వెలుగులోకి..

పుట్టింటికి వెళ్ళిన రెండు రోజుల తర్వాత బాధిత బాలికకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో బంధువులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించగా, బాలికపై జరిగిన అఘాయిత్యం బయటపడింది. దీంతో షాక్‌కు గురైన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మానవ మృగంలా ప్రవర్తించిన ఆ తండ్రిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# హెచ్.పి.వి. వ్యాక్సినేషన్‌లో ఖమ్మం అగ్రగామి

## బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం

## హెచ్.పి.వి. టీకా తీసుకొని గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దాం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి కారణంగా ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు బాధను అనుభవిస్తున్నాయి. హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తగ్గించే దిశగా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. బాలికల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమర్థ నాయకత్వం, నిరంతర పర్యవేక్షణతో ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి అర్హత కలిగిన బాలికను గుర్తించి, వారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం, ప్రతి దశలో పర్యవేక్షణ జరగడం వల్ల కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే "జిల్లా ఫస్ట్"గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఏప్రిల్ 10 నాటి నివేదిక ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 3,040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా లక్ష్య సాధన దిశగా దృఢంగా అడుగులుపడుతున్నాయి. ఒకే రోజులో 33 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది కృషిని ప్రతిబింబి స్తోంది. ప్రతి బాలిక ఆరోగ్య భద్రత కోసం పనిచేసిన సమిష్టి కృషి. హెచ్.పి.వి. వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మాత్రమే కాకుండా మరికొన్ని ప్రమాదకర క్యాన్సర్లు కూడా తగ్గుతాయి. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను మాత్రమే కాకుండా అనల్, వజైనల్, గొంతు క్యాన్సర్ వంటి సుమారు ఆరు రకాల క్యాన్సర్లు నుంచి రక్షణ పొందవచ్చు. చిన్న వయస్సు (14–15 ఏళ్లలో)లోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల శరీరంలో బలమైన యాంటీబాడీలు ఏర్పడి దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి లభిస్తుంది. దీని వల్ల భవిష్యత్‌లో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయ డంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్న నేపథ్యంలో, ఇది పూర్తిగా సురక్షితమైనదని వైద్యపరంగా నిరూపితమైంది. ఈ విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఉన్న సందేహాలను తొలగిస్తూ తల్లిదం డ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫలితంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ఆసక్తి చూపించారు. ఈ విశ్వాసమే ఈ కార్యక్రమ విజయానికి బలమైన పునాది అయింది. వ్యాక్సినేషన్ ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యాక్సిన్ తీసుకునే ముందు భోజనం చేయడం తప్పనిసరి చేయడం,



తల్లిదండ్రుల సమక్షంలోనే వ్యాక్సిన్ ఇవ్వడం వంటి నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అలాగే అర్హత ప్రమాణాలను స్పష్టంగా తెలియజేసి, అనర్హులకు వ్యాక్సిన్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుం టున్నారు. ఈ విధమైన కట్టుదిట్టమైన నియమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి. ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో, 24 గంటల వైద్య కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు కూడా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ సేవలను పొందగలుగుతున్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించడం సాధ్యమవుతోంది. ఖమ్మం జిల్లా ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. "నివారణ చికిత్స కంటే మిన్న" అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం జిల్లా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. బాలికల ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి నమ్మకాన్ని, భరోసాను అందిస్తోంది. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# తమ్మినేని పరామర్శించిన వైద్యులు



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** ఇటీవల అనారోగ్యానికి గురై తెల్దారుపల్లిలో విశ్రాంతి తీసుకుంటున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రంను హైదరాబాద్ వైద్యులు డాక్టర్ గింజుపల్లి ఉదయ్, శ్రీలక్ష్మీ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లు తమ్మినేనికి పలు వైద్య సూచనలు చేశారు. నిత్యం పేదల పక్షాన పోరాడే నాయకులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు, గింజుపల్లి మల్లయ్య, సుఖమణి, ధాత్రి తదితరులు పాల్గొన్నారు.

# దళితరత్న కోటపాటికి ఘన సత్కారం



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఎచ్ డబ్ల్యూఓ అసోసియేషన్ ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావు స్టేట్ జేఏసీ అవుట్సోర్సింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది సోషల్ వెల్ఫేర్ లో 15 సంవత్సరాలు విధి నిర్వహణ యందు నిబద్ధత కలిగి నిస్వార్ధంగా పేద విద్యార్థుల ఉన్నత శిఖరాలకు ఎదగాలి అనే ఉద్దేశంతో వారి యోగి క్షేమాలు చూసుకుంటూ ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులలో ఉన్న మేధాశక్తిని పెంచుతూ వారి కోసం నిరంతరం కష్టపడి హాస్టల్లో ఉత్తమ ఫలితాలు సాధించటం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న దళిత రత్న అవార్డు గ్రహీత కోటపాటి రుక్మారావుని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఖమ్మం కెసిఆర్ గారి ఆధ్వర్యంలో జరిగింది, స్టేట్ ఉపాధ్యక్షులు దేవా నాయక్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, ఏర్పుల సుధాకర్ రావు పశు సంవర్ధక శాఖ ఓఎస్ జిల్లా అధ్యక్షులు, నరేందర్ జెఎసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్, రాజేష్ మున్సిపల్ కార్పొరేషన్, జేఏసీ ఖమ్మం రవి జేఏసీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, నాగరాజు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, నరేష్, సమ్మక్క, ఇంద్ర, పార్వతి, రేష్మ, ఈ కార్యక్రమంలో వివిధ శాఖల నుంచి తదితరులు పాల్గొన్నారు.

# జెఎసి ఆధ్వర్యంలో దశలవారీ పోరాటం

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండో పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం పీఆర్సీ గడువు పొడిగించకుండా, వెంటనే నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా కమిటీ సమావేశం ఆదివారం సంఘ కార్యాలయంలో షేక్ రంజాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ....2024 మార్చి నుండి రిటైర్ అయిన 12 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏక మొత్తంగా రూ 10000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలి డిమాండ్ చేశారు. జిపిఎఫ్, సిపిఎస్ ఉపాధ్యాయుల డిఎ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న నాలుగు వాయిదాల డిఎ లను ప్రకటించాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరుతూ ఉద్యోగుల జెఎసి నాయకత్వంలో దశలవారీ పోరాటం నిర్వహించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ దుర్గా భవాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. టెట్ అర్హత మార్కులు తగ్గించాలని కోరితే పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, మోడల్ స్కూల్స్, గురుకులాల ఉద్యోగులకు 010, హెల్త్ కార్డులు అమలు చేయాలని తదితర తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ముందుగా మహనీయుడు జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమలతో ఘన నివాళులర్పించనైనది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న, షేక్ యూసుఫ్ సైదా, కోశాధికారి వి రాంబాబు, నర్సయ్య, నాగేశ్వరరావు, ఉద్దండ్, సురేష్, రామకృష్ణ, కోటేశ్వరరావు, విజయ్, సుధాకర్, వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బిజెపి

## పోటు రంగారావు పైన పెట్టిన దేశ ద్రోహం కేసు ఎత్తివేయాలి



కారేపల్లి, కెరటం న్యూస్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణచివేచే దుశ్చర్యలకు పాల్పడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలో కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై దేశ ద్రోహం కేసు పెట్టి 22వ తేదీన కోర్టుకు హాజరు కావాలని ఎనఐఏ నోటీస్ జారీ చేయడం ప్రశ్నించే గొంతుకలను అణచటమేనన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, నిర్బంధ నిరంకుశ చేస్తుందని, ప్రజల హక్కులపై మాట్లాడే ప్రతిపక్షాలను ముఖ్యంగా వామపక్షాలపై కేసులు, జైళ్ల వంటి నిర్బంధాలు పెడుతుందన్నారు. బిజెపి పాలనలో ప్రజా పక్షాన నిలుస్తున్న అభ్యుదయ వాదులు. కమ్యూనిస్టు, వామపక్ష నాయకులకు భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులు, పేదలకు అండగా ఉండే వారిని మావోయిస్టుల పేరుతో మట్టు పెడుతున్నారన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార లక్ష్యంగా పనిచేసే వామపక్ష కమ్యూనిస్టు నాయకులను అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి వేరి పడేస్తాం అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా ప్రకటించటం సిగ్గుచేటన్నారు. కేంద్రం తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. దానిలో భాగంగానే మాస్ లైన్ నేత పోటు రంగారావు పై అక్రమ కేసుపై నోటీసు ఇచ్చారని, దానిని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, భానోత్ బన్సీలాల్, ముక్కా సీతారాములు, తుమోజు రామ్మూర్తి, మద్దెల నాగయ్య, కేశగాని రామ్మూర్తి, దాసరి మల్లయ్య, రవి, శోభన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# చిలకమర్రి పుల్లారావు ప్రథమ వర్ధంతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని కుమ్మరి బజార్ లో ఆదివారం నాడు వారి ఇంటిదగ్గర డివిజన్ శాఖ కార్యదర్శి నాగిశెట్టి యాదగిరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా తో మహిళాసంఘం డివిజన్ అధ్యక్షురాలు భాగం అజిత, సిపిఎం పార్టీ నగర నాయకులు వంజాకు లక్ష్మీనారాయణ రావు, సిఐటియు వన్ టౌన్ కన్వీనర్ పుట్టా రవి, కో కన్వీనర్ కూరపాటి శ్రీనివాసరావు కలిసి అమరజీవి చిలకమర్రి పుల్లారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్కే.నాగుల్ మీరా మాట్లాడుతూ చిలకమర్రి పుల్లారావు గొప్ప కమ్యూనిస్టు వాది ఆయన 25వ డివిజన్ లో పేద ప్రజల కోసం ఎంతగానో కష్టపడి పనిచేసే వారు అందువల్ల అతనిని డివిజన్ లో నివాసం ఉంటున్న ప్రజలు కూడా ఎక్కువగా అభిమానించేవారు అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యులు ఉమ్మినేని రాంబాబు, సత్తెనపల్లి రాము, ఎస్ కే సత్తార్, ధనాలకోట రవికుమార్, బెందారపు రవి, సూరిశెట్టి పద్మ, మరి కొంతమంది డివిజన్ పార్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అత్యుత్తమ మార్కులు సాధించిన పేదింటి విద్యా కుసుమం

## బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి




**కూసుమంచి, కెరటం న్యూస్:** ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో సెకండ్ ఇయర్ లో కూసుమంచి మండల కేంద్రంలో కొక్కిరిణి వీరన్న మరియు రేణుకా దంపతుల కుమారుడు కొక్కిరిణి రవి ఎంపీసీ గ్రూప్ లో 983/1000 మార్కులు సాధించి, అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సందర్భంగా వారినీ ప్రత్యేకంగా అభినందించి, సన్మానం చేయడం జరిగినది. కటిక పేదరికంలో పుట్టినప్పటికీ తల్లి తండ్రులు ఇచ్చిన ప్రోద్భలంతో ప్రభుత్వ గురుకుల కళాశాల లో చదువుతూ అత్యధిక మార్కులు సాధించడం గర్వంగా ఉంది. ఇదేవిధంగా భవిష్యత్తు లో ఉన్నత విద్యలో రాణించాలి అని, కూసుమంచి కు ముఖ్యంగా ఎంతో పేదరికాన్ని అనుభవిస్తూ కూడ పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తున్న తల్లి తండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుక రావాలని కోరడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన బైక్ మెకానిక్ కుమారుడు సంగిశెట్టి నాగర్జున కుమారుడు హరినాథ్ ను,మరియు కొక్కిరిణి పాపయ్య కూతురు వినోద కూడ బీపీసీ యందు 910/1000 మార్కులు సాధించిన సందర్భంగా వారినీ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొక్కిరేణి రమేశ్ స్థానిక నాయకులు పిట్టల వేణు, గుండా విజయ్ పాల్ రెడ్డి, కొక్కిరేణి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు-తుమ్మల యుగంధర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన అన్ని విద్యార్థులకు తుమ్మల యుగంధర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కృషి, పట్టుదల, సమయపాలనతో సాధించిన ఈ విజయము మీ భవిష్యత్తుకు ఒక బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో కీలక పాత్ర పోషించిందని ఆయన అభినందించారు. పరీక్షల్లో విజయం సాధించిన ప్రతి విద్యార్థి మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే, ఆశించిన ఫలితాలు రాని విద్యార్థులు నిరుత్సాహ పడకుండా మరింత కృషి చేసి భవిష్యత్తులో విజయాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని తుమ్మల యుగంధర్ ఆకాంక్షించారు.

# విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఐదో రోజు సమ్మె ఉధృతం - సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**తొర్రూరు, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** విద్యుత్ కార్మికుల సమ్మెకు టిజిఎన్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్ మహబూబాద్ జిల్లా కోకన్వీనర్ మచ్చ సతీష్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఆర్టిజన్ అన్ మ్యాన్ స్పాట్బిల్లర్స్ పిసిరేట్ కార్మికులందరికీ సమస్యల పైన ఐదో రోజు సమ్మె కొనసాగుతున్న యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలువకుండా కార్మికులందరినీ టెర్మినేషన్ అనే పేరుతో భయభ్రాంతులకు చేస్తున్నారని ఇదే గనక జరిగితే తప్పకుండా కార్మికులందరితోని చలో అసెంబ్లీకి పిలుపునివ్వడానికి వెనకాడ బోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు కావున కార్మికుల సమస్యల పైన ఇప్పటికైనా ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర జేఏసీ నాయకులని పిలిపించి కార్మికుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. మరియు కార్మికుల కష్టాలను చూసి కార్మికులు పడుతున్న బాధలను చూసి ఈరోజు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కార్మికులు చేస్తున్న సమ్మె దగ్గరకొచ్చి వారు కార్మికులకు మద్దతుగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ సుమారు 23675 మందిని ప్రభుత్వ సంస్థలో విలీనం చేసుకొని ఆర్టిజన్ గా గుర్తించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు భట్టి విక్రమార్క పాదయాత్రలో భాగంగా మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి హామీ కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ పోస్టులకి కన్వర్షన్ చేసి వారికి రావలసిన ఎ .పి. యస్.ఈ.బి రూల్స్ అమలు చేసి కార్మిక సమస్యలన్నీ పరిష్కరిస్తానని వాగ్దానం చేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న కార్మిక సమస్యలు పరిష్కరించకుండా ఇబ్బందులకు గురిచేయడం సబబు కాదని మండిపడ్డారు,కార్మికులసమస్యల పైన నోటీసు ఇచ్చి సుమారు 6 నెలలు అయినా చర్చలకు పిలువకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఎన్నో ధర్నాలు చేసి సమ్మె నోటిస్ ఇచ్చి ఐదు రోజులు సమ్మె



జరుగుతున్న కార్మికుల్ని ఎన్నో రకాలుగా ఇబ్బంది పెడుతూ వారికి చర్చలకి పిలువకుండా ఇస్మా ప్రయోగిస్తామని చెప్పి భయభ్రాంతులకు గురి చేస్తే తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పతనం అవడం ఖాయమని కార్మికుల్ని కష్టాలు పెట్టిన ఏ ప్రభుత్వం బాగుపడలేదని ఆర్టిజన్ కార్మికులకు విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని అన్ మ్యాన్ కార్మికులందర్నీ రెగ్యులర్ పోస్టులోకి తీసుకొని కనీస వేతనం ఇవ్వాలని చనిపోయిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని మిగిలిపోయిన పీసీ రేట్ కార్మికులందరినీ తక్షణమే రెగ్యులర్ చేసి జీవో నెంబర్ 11 ప్రకారంగా వేతనం చెల్లించాలని విద్యుత్ సంస్థలో ఉన్నటువంటి ఒకే రూలు వ్యవస్థ ఏ. పి.ఎస్.ఇ బి రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డివిజన్ చైర్మన్ కన్వీనర్ పసుపులేటి మధు బంధారపు శీను, నాగరాజు, ఖాజాబీ, సునీల్ కుమార్ ,జ్యోతి,స్వప్న,చంద్ర ప్రకాష్,సుభాష్, ఉపేందర్, రామకృష్ణ, సందీప్,రవికాంత్,శ్రీరామ్, నారాయణ, రవి, నవీన్,భూపాల్, ఎల్లగౌడ్, మరియు అర్టిజన్,అనుమ్యను కార్మికులు పాల్గొన్నారు.

## సుప్రసిద్ధ గాయకురాలు ఆశాభోంసే మృతి పట్ల ఎంపీ వద్దిరాజు సంతాపం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** సుప్రసిద్ధ గాయకురాలు,పద్మ విభూషణ్ ఆశాభోంస్లే మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆమె తన మధురమైన గాత్రంతో,పాడిన పాటలతో లక్షలాదిమంది అభిమానులను సంపాదించుకున్నారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. తెలుగు సినిమాలలో కూడా ఆమె పాడిన గీతాలు అందరి హృదయాలలో చిరస్థాయిగా మిగిలి ఉంటాయన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులకు ఎంపీ వద్దిరాజు తన సానుభూతి తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం



**సూర్యాపేట, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** శనివారం ప్రకటించిన ఇంటర్ పరిక్ష ఫలితాలలో, జూనియర్ ఇంటర్ ఎంపిసి లో తమ కాలేజి విద్యార్థులు శివాని, పృధ్వీతేజలు 470 మార్కులకు గాను, 468 మార్కులు సాదించారని, సింధు 467మార్కులు, సాదించిందని ప్రతిభ కాలేజ్ సెక్రటరీ, కరస్పాండెంట్ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ సత్యం బాబు తెలిపారు. 32 మంది విద్యార్థులు 460 కి పైగా మార్కులు సాదించారని,వారు తెలిపారు. బైపిసి విభాగంలో స్టేట్ ర్యాంక్ 440 మార్కులకు బిందు శ్రీ కి 436 మార్కులు, సందీప్ 435, స్ఫూర్తికి 434 మార్కులు వచ్చాయని,తెలిపారు. 105 మంది విద్యార్థులు, 400 కి పైగా మార్కులు సాదించారని వారు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి ఫలితాలలో 1000 మార్కులకు గాను, కోన సంజన 994 , ప్రణతి, సానియా, ప్రవల్లిక లు 992 మార్కులు సాదించారని, వారు తెలిపారు. బైపిసి విభాగంలో కావేటి వైష్ణవి 983, అఖిల 980 మార్కులు వచ్చాయని చెప్పారు. 121 మంది విద్యార్థులు 900 కు పైగా మార్కులు సాదించారని, వారు తెలిపారు. ఇంతటి అద్భుతమైన విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు , తల్లిదండ్రులకు, అద్యాపకులకు ధన్యవాదములు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో తొర్రూరు విద్యార్థి గడల రాంచరణ్ కు రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు




**తొర్రూరు, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్ష ఫలితాల్లో తొర్రూరు కు చెందిన గడల రామ్ చరణ్ బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రామ్ చరణ్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో బైపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బైపీసీ విభాగంలో నాలుగవ ర్యాంకు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో గడల రామ్ చరణ్ 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఇంటర్ ఫలితాల్లో హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎం అంజలి అనే విద్యార్థిని 994 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే జి కీర్తన అనే విద్యార్థిని 991 మార్కులు సాధించింది. ఇంటర్ పదవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 440 మార్కులకు గాను ఏ శ్రావణి అనే విద్యార్థిని 466 మార్కులు, వి తిరుపతి అనే విద్యార్థి 465 మార్కులు, ఈ తరుణ్ అనే విద్యార్థి 461 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ప్రతిభ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కెఎల్ఎన్ ఆచార్య, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభ కళాశాల ప్రత్యేకతను మరోసారి విద్యాలోకానికి చాటిచెప్పిన తమ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## గవిచర్లలో విషాద కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ఐఆర్డీ మేనేజర్



**సంగెం, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** గవిచర్ల గ్రామానికి చెందిన ఓఎంఎస్ సీనియర్ సీఆర్పీ ఎండి.నజీమా,ఓఎంఎస్ బుక్ కీపర్ సంగెం మండల సోషల్ మీడియా ప్రతినిధి మహబూబ్ పాష కుటుంబాన్ని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (ఎన్ఐఆర్డీ) మేనేజర్ తక్కలపల్లి రవీందర్ రావు,పిఆర్పీ,ఈఎంటీ ట్రైనర్ బైరి.రమేష్, పరామర్శించారు.మహబూబ్ పాష పెద్ద కుమారుడు మహమ్మద్ అశ్రుత్ (24) కండరాల బలహీనత వ్యాధితో గత కొన్నేళ్లుగా బాధపడుతూ,ఈ నెల 6వ తేదీన అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించడం ఎంతో విషాదకరం. ఈ విషాద సమయంలో గవిచర్ల గ్రామానికి విచ్చేసిన తక్కలపల్లి రవీందర్ రావు, బైరి రమేష్ , మహబూబ్ పాషా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం నింపుతూ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.అలాగే, మహబూబ్ పాష కుటుంబానికి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇచ్చారు.పరామర్శ మాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని మహబూబ్ పాష తెలిపారు.

## ఎల్లమ్మ బండలో జైశ్రీరామ్ టింబర్ డిపోను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



**ఆల్విన్ కాలనీ, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో నూతనంగా ఏర్పాటు చేసిన జైశ్రీరామ్ టింబర్ డిపోను శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్. మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టింబర్ డిపో యాజమాన్యంకి శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఈ టింబర్ డిపో ద్వారా కస్టమర్లకు క్వాలిటీ మెటీరియల్ సప్లై చేస్తూ వారి అభిమానాన్ని పొంది నగరంలో మరికొన్ని బ్రాంచీలు ఏర్పాటు చేసుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్టు తెలియజేశారు. టింబర్ డిపో యజమాన్యం మాట్లాడుతూ నూతనంగా నిర్మించే గృహంలో కావాల్సిన వుడ్ ప్రొడక్ట్స్ అన్ని మావద్ద మంచి క్వాలిటీతో లభ్యమవుతాయని ప్రారంభోత్సవ ఆఫర్ కూడా ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టింబర్ డిపో యాజమాన్యం వారి ఇబ్బంది మిత్రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా జ్ఞానఅంబేద్కర్ అవార్డు ఆవిష్కరణ



**తొర్రూరు, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** కేంద్రం లోడివిజన్ స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జ్ఞాన అంబేద్కర్ అవార్డు ను డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి ఆవిష్కరణ చేశారు. అనంతరం మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అదేవిధంగా సామాజిక సేవతో ముందుకు వెళుతున్న వారికి ఈ అవార్డు ఇవ్వడం జరుగుతుందని దానికి అందరూ ఆహ్వానితులేనని ప్రకటన తెలిపారు. ప్రజలు విద్యార్థులు కుల సంఘాలు ప్రజా సంఘాలు పార్టీలకతీతంగా అందరూ కూడా పాల్గొనాల్సిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో డివిజన్ మండల కమిటీ సభ్యులు రమేష్. చంటి మహేష్. జిల్లా కమిటీ వీరభద్రం. తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బిలో మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ ను ప్రారంభించిన హీరో వెంకటేష్



**కూకట్ పల్లి, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్ మెగా షో రూమ్ ను ప్రముఖ సినీ హీరో విక్టరీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా స్టోర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఈ స్టోర్ ద్వారా కస్టమర్లకు నాణ్యమైన బంగారు డైమండ్ ఆభరణాలు అందిస్తూ వారి మన్ననలు పొందాలన్నారు. హైదరాబాద్ ప్రజలకు వేలాది సరికొత్త డిజైన్లను ఒకే చోట అందించడం అభినందనీయమని ఆయన యాజమాన్యాన్ని అభినందించారు. మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యం మాట్లాడుతూ మా షోరూంలో 1% నుండి 11% వరకు మాత్రమే పరుగు ఉంటుందని ఈ ఆఫర్ పండగలకు మాత్రమే కాకుండా 365 రోజులు అమల్లో ఉంటుందని తెలియజేశారు. మేకింగ్ చార్జీలు లేవని ప్రతి ఆభరణం కూడా 916 హాల్ మార్క్ ముద్ర తో లభిస్తుంది అన్నారు. వెండి పై భారీ ధమాకా ఆఫర్లు ఇస్తున్నట్టు కేజీ వెండి కొనుగోలు పై ఏకంగా 20,000 వరకు నగదు తగ్గింపు పొందవచ్చు అని అన్నారు.

## వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టును పరామర్శించిన, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్



**మహబూబాబాద్, 12 ఏప్రిల్ (కెరటం న్యూస్):** తొర్రూరు పట్టణంలోని సీనియర్ జర్నలిస్టు బిఆర్కె న్యూస్ ప్రతినిధి దురుసోజు వీరాంజనేయులు, ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు ఆయనను ఆదివారం తొర్రూరు పట్టణంలో వీరాంజనేయులు స్వగృహంలో మహబూబాబాద్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, పరామర్శించి ప్రమాదానికి గల కారణాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, మహబూబాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, ఎస్పీ డాక్టర్ శబరీష్, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం పై ప్రత్యేక చర్యలు తీసుకొని మండల వారీగా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు, వార్తల సేకరణలో వివిధ ప్రదేశాలకు వెళ్ళు సమయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వెళ్లి వచ్చే క్రమంలో టూవీలర్ వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్లో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, తగిన జాగ్రత్తలు వహించాలని, వేసవి కాలంలో ఆరోగ్య నియమాలు పాటించాలని ఆయన కోరారు, డిపిఆర్ఓ వెంట జర్నలిస్టులు గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, కొండ సతీష్, పోల్ రాజు, బజ్జూరి వాసు, కందికొండ కుమార్, పి.బిక్షపతి తదితరులు ఉన్నారు.